ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, ఆగస్ట్ 20, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము–I, నంబరు–3,

జయనామ సంవత్సరం, శ్రావణం 29.

**WEDNESDAY, THE 20th DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - I, NO.3,**

**29TH SRAVAN, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**బుధవారం, ఆగస్ట్ 20, 2014.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం

(i) శాసనపరిషత్తు ప్రాముఖ్యత – మీడియా కవరేజ్

(ii) వాయిదా తీర్మానం

(2) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(3) 2014-15 వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ


---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**TUESDAY, THE 20TH DAY OF AUGUST, 2014**
(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## సభా కార్యక్రమం – శాసనపరిషత్తు ప్రాముఖ్యత, మీడియా కవరేజ్

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: I am to announce to the House that Sri P. Narayana, Minister for Municipal Administration & Urban Development will present the Annual Financial Statement (Budget) for 2014-2015 today at 11-00 a.m. sharp.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, బడ్జెట్ అప్పుడే అన్ని పత్రికల్లో ప్రచురమైనది, దాన్ని అధికారికంగా విడుదల చేసినట్లు వ్రాసారు. మరి దానికి ప్రాధాన్యతేముంది?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, నిన్నటి రోజున బడ్జెట్ గ.11.30 ని. ప్రవేశపెడతారని తెలిపారు, మరి ఈ రోజు 11.00 గంటలకని అంటున్నారు. బడ్జెట్ సమాచారం ఇదివరకే బహిర్గతమైంది. కౌన్సిల్‌కు సంబంధించిన అంశాలు ప్రీపోన్‌మెంట్, పోస్ట్‌పోన్‌మెంట్ కానీ జరిగితే సభ్యులకు తెలియజేయవలసిన కనీస ప్రాధమిక బాధ్యత ఉంది. కౌన్సిల్‌లో పీఆర్‌ఓ (పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు) లేకపోవడం వల్ల ఈ విధమైన ఇబ్బందులు కలుగుతున్నాయి, దానివల్ల కౌన్సిల్ ప్రాధాన్యతను తక్కువ చేసినట్లుగానూ, న్యూనతగానూ ఉంది. వెంటనే పీఆర్‌ఓ నియామకం మరియు ఉద్యోగులు నియమాకాల మీద దృష్టి సారించకపోతే ఈ రకమైనటువంటి నిర్లక్ష్యానికి గురికావడమనేది సమంజసం కాదు. కాబట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నేను సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN : Mr. P. Narayana, yesterday you have submitted a letter in that you have not mentioned specific time that when you will exactly present the Annual Financial Statement (Budget) for 2014-2015 and only date was mentioned in the letter. But, the Officials concerned communicated that the presentation of the Budget in the Legislative Council would be at 11-30 a.m. and I have announced the same in the House. But, at the end of the evening, we came to know that the Budget presentation in the House will be at 11-00 a.m. and the Bulletin was also communicated to all the Hon'ble Members of the House in the night by correcting the time. In the meanwhile, T.V. Channels communicated the same that instead of 11-30 a.m. the Budget presentation would be at 11-00 a.m. in the Legislative Council and I have also witnessed in the T.V. Channel. In that regard, I have also received so many Telephone calls from the Members. సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు చెప్పినట్లు ఈ శాఖకు ఒక పీఆర్‌ఓ ఉంటే మంచిది.

డా. పి. నారాయణ ః పీఆర్‌ఓ పోస్టు మంజూరు చేశాం సార్.

మిస్టర్ చైర్మన్ ః అది 2007 సంవత్సరంలోనే మంజూరైనది. The Director concerned was not taking any action. The previous Secretary to Sate Legislature had addressed a letter to the Director concerned in the matter and the present Secretary to State Legislature i/c also twice addressed a letter to the Director concerned in the matter. I also personally talked over Telephone with the Director concerned. Still, there is no progress in the matter.

డా. పి. నారాయణ : పీఆర్ఓ నియాక విషయమై పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుంటాం సార్.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేను చెప్పేదేమిటంటే కౌన్సిల్‌ను గ్రాంటెడ్‌గా తీసుకోవాలనే ఆలోచన వారి మనస్సుల్లోంచి తొలగించాలి. తెలుగుదేశం పార్టీకి కౌన్సిల్ అంటే ఇష్టం లేదనే పేరు ఉంది. కౌన్సిల్ అంటే ఆరవ వ్రేలుగా చూసుకుంటాం, దాంతో మాకు అవసరం లేదనే భావన ఉండకూడదు. మేము రాజ్య సభలో 11 సంవత్సరాలుగా ఉన్నాం, రాజ్యాంగ పరంగా కానీ, ప్రోటోకాల్ పరంగా కానీ లోక్ సభకంటే రాజ్య సభే ముందు నిలుస్తుంది. అటువంటి గౌరవం ఈ సభకు ఇస్తే ఇవ్వండి, లేదంటే రద్దు చెయ్యండి.

(ఆ సందర్భంలో కొంతమంది అధికార పక్షం సభ్యులు కౌన్సిల్‌కే ఎక్కువ ప్రాధాన్య ఉంటుందని వ్యాఖ్యానించగా, అంటువంటి ప్రాధాన్యత ఇంతకుముందు ప్రభుత్వమూ, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇవ్వటం లేదని సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు సమాధానం చెప్పారు.)

శ్రీ ఆర్. రెడ్డెప్పరెడ్డి (నామినేటెడ్): కౌన్సిల్‌కి కూడా రాజ్యాంగ బద్ధ హోదా కల్పిస్తే ఒక ప్రభుత్వానికి ఇష్టం ఏర్పాటు చేయటం, ఇష్టం లేకపోతే రద్దు చేయడం వంటి సమస్యలన్నీ తొలగిపోతాయి.

మిస్టర్ చైర్మన్ : కౌన్సిల్‌కి కూడా రాజ్యాంగ బద్ధ హోదా ఉంది, మీరు రాజ్యాంగంలోని ఆర్టికల్ 368, 369 చదివినట్లయితే మీకు పూర్తిగా అర్థమవుతుంది. పార్లమెంటు అనుమతితో కౌన్సిల్ ఏర్పాటు, రద్దు చేసుకోవచ్చని రాజ్యాంగంలో ఉంది. దానిపై చర్చ జరిపితే ప్రస్తుతం ఇది పెద్ద డిబేట్ అవుతుంది.

SRI R. REDDAPPA REDDY : There is no provision in the Constitution that the Legislative Council is compulsory.

MR. CHAIRMAN : Mr. Reddappa Reddy, you please go through the Constitution, under Article-368 & 369 it was clearly mentioned. There was a national debate took place on this issue. Creation, abolition at the helm of the Lower House, subject to approval of the Parliament. With that spirit only, the Upper House has been constituted, abolished and re-constituted in Andhra Pradesh. You should say that there should be a uniform national policy.

SRI R. REDDAPPA REDDY : That is what I am insisting Sir.

మిస్టర్ చైర్మన్ : సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు చెప్పినట్లు లోక్ సభ కంటే, రాజ్య సభకే ప్రాధాన్యత ఎక్కువ. What Mr. Ramachandraiah Garu said is that the Second Chamber of our Legislature should be on par with that of Rajya Sabha and it is more important. It is also a fact. It is a Second Chamber, but not secondary Chamber.

SRI R. REDDAPPA REDDY : The representation in the Upper House should also be changed according to the changed circumstances, which was not prevailing even after getting independence. In the recent scenario, there are different circumstances taking place and the representation from the Council should also be there and it should be modified Sir. Uniform National policy should be evolved.

MR. CHAIRMAN : This time also from Legislative Council two Members are representing in the Cabinet. Mr. Ramachandraiah Garu said that I have participated in the debate, but it was not covered in the media. There was a serious debate in the Question Hour covering eight to nine subjects that has been covered.

శ్రీ సి. రామచంద్రయ్య : తమరికే అటవంటి ఆలోచన ఉన్నప్పుడు మీడియాకు అటువంటి ఆలోచన ఉండటంలో అసమంజసంగా కనిపించడం లేదు. మీడియా మేనేజ్‌మెంట్లు కూడా అలాగే తయారయ్యాయి, కౌన్సిల్ అంటే పూర్తిగా నిర్లక్ష్యం. సిబ్బంది కష్టపడి వ్రాసిన ప్రోసీడింగ్స్ అన్నీ తీసుకెళ్లి ప్రక్కన పడేస్తారు.

(ఆ సందర్భంలో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసులు కల్పించుకొని విషయం ఏదైనా సమస్యను సృష్టించేదిగా ఉంటే కవర్ చేస్తారని వ్యాఖ్యానింగా, తాము అలాంటి సభ్యులము కాదని, మీకు అటువంటివి అవసరమనుకుంటే తమ సభ్యులను అందుకు ప్రోత్సహిస్తామని శాసన పరిషత్ ప్రతిపక్ష నేత శ్రీ రామచంద్రయ్య గారు సమాధానం ఇచ్చారు)

MR. CHAIRMAN: The Government should convene a meeting with all the Editors, Sub-Editors of Print & Electronic Media personnel. Why you are not conducting a meeting with them? Now, I am entrusting this job to Sri Ganta Srinivasa Rao. Mr. Ramachandraiah, Mr. R. Reddappa Reddy and other Members pointed out, in that there is a strong reason. I saw that the Print & Electronic Media people will come very early before commencement of the House. But, there is some communication gap in the matter and it would be sorted out by the Government.

ఉ.10.10

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, శాసన పరిషత్తు అనేది ప్రభుత్వ దృష్టిలో అగ్రగామిగా ఉంది కానీ, అది కేవలం శంకుస్థాపనలకే పరిమితమైంది తప్ప మిగిలిన విషయాలలో దీనికెంత ప్రాధాన్యతనిస్తున్నారో అందరికీ తెలిసిన విషయమే. ఇది నగ్నసత్యం. ఎవర్నీ నేను నిందించడంలేదు. అయితే, శాసన మండలికి ఉన్నటువంటి ప్రాధాన్యత దృష్ట్యా మనకు మనం గౌరవించుకున్నప్పుడే దీనికి మర్యాద కూడా పెరుగుతుంది. లేకపోతే ఇదే విధమైనటువంటి కామెంట్స్ వస్తాయనే విషయం మనందరికీ తెలిసిందే. ఇక్కడేమో చాలా చక్కటి చర్చలు జరుగుతున్నా అవి పత్రికలలో ప్రాముఖ్యత సంతరించుకోకపోవడమనేది అత్యంత దయనీయకరమైన పరిస్థితి. ఈ విషయంలో ప్రభుత్వం వారు కూడా మరికొంచెం శ్రద్ధ వహించి పత్రికా సంపాదకులు, యాజమాన్యంతో మాట్లాడాల్సిన అవసరముంది. గతంలో గౌరవ ఛైర్మన్‌గారు తీసుకున్న శ్రద్ధ కొంతవరకు సఫలీకృతమైనా పూర్తిగా మాత్రం కాలేదు. దయచేసి ప్రభుత్వం తరఫున కూడా దీనిమీద చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు): సార్, నేను వాయిదా తీర్మానం ఇచ్చాను.

# సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

MR. CHAIRMAN: Today, I have received One Adjournment Motion Notice.

Adjournment motion notice given by Sri K.S. Lakshmana Rao Garu and Others regarding the enhancement of age of superannuation of AIDED Lecturers and Teachers in the State on par with Government employees as assured by the Hon'ble Chief Minister in Andhra Pradesh Legislative Council, has been disallowed.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు : ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 50 నుండి 60 సంవత్సరాలకు పెంచారు. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడే ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కూడా దీనిని వర్తింపచేయమని కోరడం జరిగింది. కానీ ఆ ఫైల్ ఇంతవరకూ మూవ్ కాలేదు. ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆందోళన చేస్తున్నారు. గౌరవ మంత్రిగారు కూడా ఇక్కడున్నారు కాబట్టి ఈ అంశంపై ఒకమాట చెప్పవలసిందిగా మీద్వారా కోరుతున్నాము.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ ఎం.గేయానంద్ తదితరులు తమకు కూడా మాట్లాడడానికి అవకాశమివ్వమని గౌరవ అధ్యక్షుల వారిని కోరసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మణరావుగారు ఒక్కరే వాయిదా తీర్మానం ఇచ్చారు. మీరందరూ అడిగితే ఎలాగండీ? 11 గంటలకి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. ఇంకా పది ప్రశ్నలున్నాయి. మంత్రిగారున్నారు కాబట్టి అలో చేశాను. లేకపోతే చేయను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు (శాసనసభ నియోజకవర్గం): పబ్లిక్ సెక్టారు గురించి కూడా చెప్పమనండి సార్.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, నిజానికీ ఈ వాయిదాతీర్మానాన్ని disallow చేసినప్పటికీ దానికున్న ప్రాధాన్యత దృష్ట్యా మీరు సమాధానం చెప్పమన్నారు. చాలా ముఖ్యమైన అంశం కాబట్టి తప్పనిసరిగా సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ప్రమాణస్వీకారం చేసినరోజు చేసిన అయిదు సంతకాలలో ఉద్యోగుల పదవీవిరమణ వయోపరిమితి పెంచడం కూడా ఒకటి. ఎవరెవరికి పెంచుతున్నారనేది దానిలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ తరువాత కొన్ని మిస్ అయ్యాయని చెప్పి లక్ష్మణరావుగారు, ఇంకా ఇతర పెద్దలు వాటిని రెప్రజెంట్ చేశారు. వాటిగురించి కూడా కేబినెట్‌లో చర్చించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వాటిపై సానుకూలంగా స్పందించారు. కాబట్టి త్వరలోనే వాటిని అమలుచేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్‌నుండి గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి : 2/6 క్రైటీరియాగా తీసుకుని చేయాలని మా అభ్యర్థన.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః ఈ జీ.ఓను విత్ రెట్రాస్పెక్టివ్ ఇవ్వాలనేదే అందరూ డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే ప్రకటించిన రోజుకి, అమలుచేసేరోజుకి మధ్యలో కొంత సమయం ల్యాప్స్ అయ్యింది కాబట్టి కొంతమంది విక్టిమ్ అనేది కాకుండా వాళ్ళందరూ కూడా కవర్ అయ్యేవిధంగా రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ చేయాలనేదే ఆలోచన. తప్పకుండా దానిని కూడా పరిగణనలోకి తీసుకుని చేస్తాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

MR. CHAIRMAN : Question No.7463 (21) has been postponed at the request of the Member.

### రాష్ట్రంలో జిల్లాల పెంపు

ప్రశ్న నెం. 7274 (22)
శ్రీ బి.చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను పెంచటానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి.చంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ఈ పోలవరం ముంపు ప్రాంతాలలోని ముంపు మండలాలతోపాటు, పశ్చిమ గోదావరి జిల్లాలో కొన్ని, తూర్పుగోదావరి జిల్లాలో కొన్ని మండలాలను కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లా అనే కొత్త జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు మీడియాలో చూశాము. అలాంటిది ఏదైనా ఉందా? రెండవది కొత్తగా ఒక జిల్లాను ఏర్పాటు చేయాలంటే ఎంత ఖర్చవుతుంది? అలాంటి సమాచారమేదైనా మీ వద్ద ఉందా? నా సలహా కూడా ఇమ్మిడియట్‌గా మీరు జిల్లాలను ఏర్పాటు చేయాలని కాదు కానీ, రాజ్యాంగ సవరణలు జరగబోతున్నాయి. కొత్త రాష్ట్రానికి 225 నియోజకవర్గాలు రాబోతున్నాయి. కొత్తజిల్లా ఏర్పాటు ప్రక్రియ ప్రస్తుతం లేదన్నారు కాబట్టి కొత్తగా వచ్చే ఆ నియోజకవర్గాలను కూడా దృష్టిలో పెట్టుకుని అవి వచ్చిన తరువాతనే కొత్త జిల్లాల ప్రతిపాదన తీసుకువస్తే బాగుంటుంది. ఈ మూడు ప్రశ్నలకు సంబంధించి చిన్న సమాధానం ద్వారా గౌరవ సభ్యులందరూ వినే విధంగా సభలో తెలియజేయగలరు.

మిస్టర్ ఛైర్మన్ః జిల్లా పెట్టే ప్రతిపాదన ఉన్నప్పుడు ఎంత ఖర్చవుతుంది వంటి అంశాలను గురించి అడగాలి. ప్రశ్నలో లేదని చెప్పారు.

శ్రీ బి.చంగల్‌రాయుడుః అన్ని పత్రికలలో కూడా కొత్త జిల్లాల ఏర్పాటు అనే అంశం వచ్చింది.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తిః మీడియామీద నమ్మకాలు లేవని వారు ఇప్పుడే చెప్పారు. మీడియా వాళ్ళు రాసినదానినే మళ్ళీ గౌరవ సభ్యులు కోట్ చేస్తున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య : మీడియా మాకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని చెప్పామే కానీ నమ్మకం లేదని చెప్పడంలేదు.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి : అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఏడు మండలాలను విభజించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం జరిగింది. దానిలో భద్రాచలం టౌన్ మినహాయించి భద్రాచలం, కూనవరం, చింతనూరు, వి.ఆర్.పురం తూర్పుగోదావరి జిల్లాలోనూ, కూక్కనూర్, వేలేరుపాడు, బూర్గంపాడును పశ్చిమగోదావరి జిల్లాలోనూ కలపడం జరిగింది. భవిష్యత్తులో జిల్లాలను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందేమోనని గౌరవ సభ్యుల ఉద్దేశ్యం అనుకుంటాను. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఉన్న ఈ ఏడు మండలాల కొరకు ప్రత్యేకమైన జిల్లా పెట్టదలచుకోలేదనే విషయాన్నికూడా మేము చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలంటే భవన నిర్మాణ ఖర్చులు, ఇతరత్రా ఖర్చులతో కలిపి దాదాపు రు.200 కోట్లు అవసరమవుతుంది. ఇప్పుడు ప్రత్యేకంగా ఒక జిల్లాను ఏర్పాటు చేయాలా? లేకుంటే పూర్వాపరాలన్నీ కూడా ఆలోచన చేసి, అభ్యంతరాలన్నీ కూడా లెక్కలో పెట్టుకుని భవిష్యత్తులో ఏం చేయాలనే దానిగురించి తప్పనిసరిగా నిర్ణయం తీసుకుంటామని చెప్పి మనవి చేస్తున్నాను.

MR CHAIRMAN : Question No.7465 (23) has been withdrawn by the Member.

## గోదావరి పుష్కరాలు

ప్రశ్న నెం. 7453 (24)
శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2015, జూలై నుండి గోదావరి పుష్కరాలు ప్రారంభమౌతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అందుకోసం సమకూరుస్తున్న సదుపాయాల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (పైడికొండల మాణిక్యాలరావు):

అ) అవునండీ.
ఆ) స్నానఘట్టాలను మెరుగుపరచడం, ఉండటానికి ఏర్పాట్లు, గోదావరి తీరప్రాంతంలో ఉన్న దేవాలయాను పునరుద్ధరించే కార్యక్రమం, దానితోపాటు పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు కల్పించడం, ఘాట్‌లకు వెళ్ళే రోడ్లు మెరుగుపరచడం, ప్రత్యేక బస్‌లు,

రైళ్ళు ఏర్పాటు చేయడం, అలాగే భక్తులకు సంబంధించి అన్ని రకాల సౌకర్యాలతోపాటు పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు కల్పించే దిశగా ఇప్పటికే ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఒక సమావేశం నిర్వహించడం జరిగింది. దానితోపాటు అధికారులతో మంత్రివర్గ సమావేశాన్ని రాజమండ్రిలో నిర్వహించడం జరిగింది. పుష్కరాలకు ఏమేమి అవసరమవుతాయో అధికారుల దగ్గరినుంచి సమాచారాన్ని తీసుకుని తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయశాఖ ఏర్పాట్లలో నిమగ్నమైంది.

ఉ.10.20

## ముస్లిం బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం

ప్రశ్న నెం. 7408-(25)

సర్వశ్రీ మహ్మద్ జానీ, బి. చెంగల్ రాయుడు, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనార్టీల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ముస్లిం బాలికల వివాహాల కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని సమాకూరుస్తుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనార్టీల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (డా. పల్లె రఘునాథ రెడ్డి):

అ) అవునండీ.

ఆ) (i) ముస్లింల సామూహిక వివాహాల కోసం ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి 21.07.2008 తేదీ గల మైనార్టీల సంక్షేమ (వక్ఫ్– III) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.340 ద్వారా ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ పథకానికి " పేద ముస్లిం బాలికల వివాహాలు " అని తిరిగి పేరు పెట్టడమయింది. సంబంధిత తేదీన జరిపే పేద మస్లిం బాలికల సామూహిక వివాహాల కోసం ప్రతి జంటకు కావలసిన వస్తువుల కొనుగోలు కోసం ఈ పథకం క్రింద రూ.15,000 మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

(ii) దరిమిలా, 24.04.2012 తేదీ గల మైనార్టీల సంక్షేమ (వక్ఫ్ -III) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.123 ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలో పేద ముస్లిం బాలికల సామూహిక వివాహాలను నిర్వహించడానికి ప్రతి సామూహిక వివాహ పరిధి మొత్తాన్ని రూ.15,000/-ల నుండి రూ.25,000/- లకు పెంచింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

## ముస్లిం బాలికల వివాహాల వివరాలను చూపే పట్టిక

| వరుస సంఖ్య | సంవత్సరం | నిర్వహించిన వివాహాలు | ఖర్చు చేసిన మొత్తం (రూ.లక్షలలో) | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1. | 2008-09 | 474 | 85.20 | 2008-09 సంవత్సరం |
| 2. | 2009-10 | 556 | 83.00 | నుండి 2011-2012 |
| 3. | 2010-11 | 529 | 81.00 | సంవత్సరం వరకు ఒక జంటకు |
| 4. | 2011-12 | 348 | 56.50 | రూ.15,000 /- చొప్పున |
| 5. | 2012-13 | 510 | 121.00 | 2012-13 సంవత్సరం నుండి రూ.25,000 /- లకు పెంచడమయింది. దానిని కొనసాగించడమయింది. (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) |
| 6. | 2013-14 | 171 | 42.75 | ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలు 13 |

శ్రీ మహ్మద్ జాని (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని రూ.25,000/- నుండి రూ.50,000/- చేసింది కాబట్టి అలాంటి ఆలోచన నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ఏమైనా ఉందా? రెండవది, రాష్ట్రంలో ఎన్ని వక్ఫ్‌బోర్డు ఇనిస్టిటూష్యన్లు ఉన్నాయి? మూడవది, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు క్రింది ఎన్ని ఎకరాల భూమి ఉంది. ఎంత వక్ఫ్ భూమి ఆక్రమణలో ఉందో తెలువపలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, మైనార్టీ విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతోంది. దీనికి సంబంధించి గత ప్రభుత్వం బడ్జెట్‌లో ఎక్కువగా కేటాయించడం జరిగింది. గత సంవత్సరం ఎంతమందికి, ఎంతెంత సొమ్మును స్కాలర్‌షిప్‌లుగా ఇచ్చారు? భవిష్యత్తులో ఎంతమందికి ఇవ్వబోతున్నారనే విషయాన్ని తెలుపవలసిందిగా కోరుతున్నాను. పెద్దలు జాని గారు అడిగినట్లు.. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఎంత ఉన్నాయి? ఎన్ని భూములు ఎవరి ఆక్రమణలో, దురాక్రమణలో ఉన్నాయి? ప్రభుత్వ ఆక్రమణలో కూడా కొన్ని వక్ఫ్ భూములున్నాయి. ప్రభుత్వ ఆక్రమణలో ఎన్ని ఎకరాల వక్ఫ్ భూమి ఉందనే వివరాలను సభ దృష్టికి తీసుకురావలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, రాష్ట్రంలోనే కాదు, దేశంలో ముస్లిం చాలా బీదరికంలో ఉన్నారు. వారిలో నిరక్షరాస్యత కూడా ఎక్కువగా ఉంది. ముస్లింల స్థితిగతుల గురించి అధ్యయనం చేయడానికి ఈ మధ్య కేంద్రప్రభుత్వం నియమించిన సచార్ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ నివేదికపై మన రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి కేంద్రీకరించి ఉంటుందని విశ్వసిస్తున్నాను. జాని గారు చెప్పినట్లు.. సామూహిక వివాహాల కోసం చేసే ఆర్థిక సహాయాన్ని రూ.25,000/- ల నుండి రూ.50,000/- లకు పెంచుతూ నిన్ననే తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దానిని ఇక్కడ కూడా పెంచుతారా?

Second, the scheme is renamed as "Marriages of poor Muslim girls" and granted an amount of Rs.15,000/- under this scheme for purchase of articles for each couple for Mass Marriages for Muslim girls celebrated on a particular date అని మంత్రి గారి జవాబులో ఉంది. నేను చెప్పేది ఏమిటంటే... ముస్లిం మైనార్టీలో ప్రతి వివాహం రిజిస్టర్ అవుతుంది. హిందూ వివాహాల మాదిరి కాకుండా ఎంత చిన్న బీదవాడైనా ఖాజీ వచ్చి ఇద్దరి ఒప్పుదలను తీసుకొని ఆ వివాహాన్ని రిజిస్టర్ చేస్తారు. దానిని అపెక్స్ బాడీకి పంపిస్తారు. తప్పుడు వివాహాలనేవి ముస్లింలలో ఉండవు. మంత్రి గారు చెప్పిన దానిలో క్లారిటీ అంతగా లేదు. రూ.25,000/-ల ఆర్థిక సహాయాన్ని పొందడానికి సామూహిక వివాహాలలోనే చేసుకోవాలా? తరువాత పర్టిక్యులర్ తేదీనే వివాహం చేసుకోవాలా? ఇదేదో మాంత్రికుని ప్రాణం చిలకలో ఉంచినట్లు విఠలాచారి సినిమాలో చూశాము. ఏడు సముద్రాలు దాటి, ఏడు గుహలు దాటిన తరువాత అక్కడ ఒక పక్షి ఉంటే, ఆ పక్షి కన్ను పొడిస్తే ఆ మాంత్రికుడో, రాక్షసుడో చస్తాడన్నట్లుగా ఉంది ఇది. ముస్లిం వివాహాలలో ఏవీ కూడా తప్పుడు వివాహాలుండవు. అన్ని రిజిస్టర్ అవుతాయి కాబట్టి దానిలో ప్రభుత్వం శంకించాల్సిన అవసరం లేదు. సామూహిక వివాహాలలోనే కాదు ప్రతి వివాహం వాళ్లు ఎక్కడ చేసుకున్నా కూడా వారికి ఈ ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా provision ఇవ్వమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, రాష్ట్రంలోనే కాదు, దేశంలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీల ఆర్థిక పరిస్థితి మనందరికీ తెలుసు. దానిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి దాదాపు 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కల్పించాలని ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ముస్లింలకు ఈ విధమైన రిజర్వేషన్ సౌకర్యం మన రాష్ట్రానికే పరిమితమైందా లేదా మిగిలిన రాష్ట్రాలలో కూడా ఉందా?

ఇప్పుడు ముస్లింల సామూహిక వివహాలకు సంబంధించి రూ. 25,000 /- ఇవ్వడం జరుగుతోంది. ఏదో తెలంగాణ రాష్ట్రంలో పెంచారు కాబట్టి ఇక్కడ కూడా పెంచాలని మేము అడగడం లేదు. వారి యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పెరిగిన ఖర్చుల దృష్ట్యా కచ్చితంగా దీనిని ఇతోధికంగా పెంచాల్సిన ఆవశ్యకత ఉంది. వారికి ఆర్థికంగా సహకరించాలి. వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా గడచిన ఐదు సంవత్సరాలలో ముస్లిం మైనార్టీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎంత మేరకు కల్పించారు? వారి కోసం ఎంత ఖర్చు చేశారనే విషయాలను తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నేను అడగవలసిన ప్రశ్నలలో దాదాపు 75 శాతం ప్రశ్నలను ప్రతిపక్ష నాయకులు అడిగారు. ఇంకొక అనుమానం ఏమిటంటే.. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రయోజనం కల్పిస్తారా లేక ఎంపికకు పద్ధతి ఏమైనా ఉందా? ఉంటే దానికి ప్రాతిపదిక ఏమిటి అనే విషయాలను తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు సూచించిన దానికి ఈ పథకం పేరే ' సామూహిక వివాహాలు' . ఇండివిడ్యువల్ కాదు. సామూహికంగా 10 కాని, 20 కాని, 30 వివాహాలు ఒకేసారి జరపడానికి ఒక మంచి తేదీని ప్రకటించిన తరువాత రూ.25,000/- వ్యక్తిగతంగా ఇస్తే దుర్వినియోగం అవుతుందనే ఉద్దేశ్యంతో దానిని వస్తు రూపంలో వారికి కావలసిన వాటిని నిర్ణయించిన తేదీన అందిస్తున్నాము.

రామచంద్రయ్య గారు చెప్పినట్లు ముస్లిం మైనార్టీల వివాహాలు కరెక్ట్‌గానే ఉంటాయి. ఎక్కడా మోసం ఉండదు. ప్రభుత్వం చేసే ఆర్థిక సహాయాన్ని కచ్చితంగా వారు పెళ్లికే ఉపయోగిస్తున్నారు. రూ.25,000/- లను పెంచాలా లేదా అనేది ఇంకా నిర్ణయించలేదు. గతంలో రూ.15,000 /- లుగా ఉన్న దానిని రూ.25,000 /- లుగా ది.24.04.2012న పెంచడం జరిగింది . పెంచి రెండు సంవత్సరాలు కూడా కాకపోయినా పెరిగిన ఖర్చుల దృష్ట్యా దీనిని పెంచడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

రెండవది, జాని గారు వక్ఫ్ బోర్డు భూమి ఎంత ఉందని ఒక మంచి ప్రశ్నను అడిగారు. ఇక్కడ విచిత్రమైన విషయం ఏమిటంటే.. ఎవరైనా ఒక వ్యక్తి నష్టపోవచ్చేమో కాని వ్యవస్థ మాత్రం నష్టపోకూడదు. రాష్ట్రంలో దర్గాలు కాని, గ్రేవ్ యార్డులు కాని, మసీదులు కాని, అసురఖాన్‌లు కాని, చిల్లాన్స్ మొదలైనవి దాదాపు 4600 వక్ఫ్ సంస్థలున్నాయి. రాష్ట్రంలో దాదాపు 67973 ఎకరాల 85 సెంట్ల భూమి వక్ఫ్‌బోర్డు క్రింద ఉంది. ఒక CEO ఇచ్చిన నివేదిక ప్రకారం, దురదృష్టవశాత్తు దాదాపు 24000 ఎకరాల వక్ఫ్ భూమి అన్యాక్రాంతమైంది. కనివినీ విధంగా ఏ రాష్ట్రంలో జరగనంతగా ఈ రాష్ట్రంలో వక్ఫ్ భూముల దురాక్రమణ జరిగింది. అందుకే, ఎవరు ఎటువంటి పరిస్థితిలో ఉన్నా, ఎంత పెద్ద వారైనా, ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా ఈ భూములను ఎవరు ఆక్రమించినా తప్పకుండా విచారణ జరిపిస్తున్నాము. దానికి సంబంధించి ఆదేశాలు జారీ చేశాం. ఒక సెంటు భూమి కూడా దురాక్రమణకు గురవడానికి అవకాశం లేకుండా చూడాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(హర్షద్వానాలు)

ఉ.10.30

ఈ భూముల వివరాలను ఒకసారి పరిశీలిస్తే – కడప జిల్లాలో 18 1/2 ఎకరాలు ఉన్నది. ప్రకాశం జిల్లాలో 3,414 ఎకరాలు, కృష్ణాజిల్లా 3,723 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 3,822 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 4,199ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లాలో 1565 ఎకరాలు, పశ్చిమగోదావరి 1895 ఎకరాలు, 9147.64 విశాఖపట్టణం 7735 ఎకరాలు, శ్రీకాకుళం 1688ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 6,670 ఎకరాలు అన్నిటికంటే ఎక్కువ కర్నూలు జిల్లాలో 23,305ఎకరాలు, విజయనగరం జిల్లాలో 1.1ఎకరాలు ఉన్నాయి. వీటిల్లో కూడా దురాక్రమణ జరిగింది. వీటిపై దృష్టి సారించాలి. 2002వ సంవత్సరంలో జి.వో.ఎమ్.ఎస్ నెం. 374 జారీ చేశాము. తరువాత ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకున్నట్లు లేవు. కలెక్టరు ఛైర్మన్‌గా, జిల్లా ఎస్.పి., సబ్‌కలెక్టర్, డిఆర్‌వో, మున్సిపల్ కమీషనర్, ఇతర ఉన్నతాధికారులను పెట్టి వక్ఫ్ భూములను గుర్తించి, అవి దురాక్రమణ కాకుండా చూడడం అవసరమైతే ఆ విధంగా చేసిన వారిపై కేసులుపెట్టడం కూడా జరుగుతుంది.

స్కాలర్‌షిప్పుల విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం రెండూ ముస్లిం మైనారిటీలకు నిధులను మంజూరు చేయడం జరుగుతుంది. 2013–14 సంవత్సరంలో గుర్తించిన పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులకు సంబంధించిన విద్యార్థులు మొత్తం 91,485మంది ఉన్నారు. ఆర్‌టిఎఫ్, ఎమ్‌టిఎఫ్‌లకు (ట్యూషన్ ఫీజు, ఫీజు రీయంబర్సుమెంటుకు) గాను

రూ.157కోట్ల58లక్షలు మంజూరు చేయగా, రూ.49.34కోట్లు విడుదల చేయడమైనది. ఇంకా రూ.108కోట్ల20లక్షలు విడుదల చేయవలసి ఉన్నది. భారత ప్రభుత్వం నుండి ప్రీమెట్రిక్ వస్తుంది. ఇందుకు 3,34,949మంది విద్యార్థులు ఉన్నారు. మంజూరు చేసిన సొమ్ము రూ.62.39కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.46కోట్లు రిలీజ్‌చేయడం జరిగింది. ఇంకా రూ.16.39కోట్లు రిలీజ్ చేయవలసిన అవసరం ఉన్నది. పోస్టు మెట్రిక్‌కు సంబంధించి భారత ప్రభుత్వం మొత్తం 19,306మందికి ఇస్తుంది. అందుకు రూ.12.26కోట్లు విడుదల చేయడం జరిగింది. స్కాలర్‌షిప్పులకు గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు ఇది సమాధానం.

బ్యాంకు సబ్సిడీ స్కీములకు సంబంధించి అలకేషన్ మొత్తం నూరు కోట్లు. అందులో రూ.75కోట్లు రిలీజ్ చేయగా రూ.46కోట్ల 82లక్షలు మాత్రమే ఖర్చుచేయడమైనది. 11,717ముస్లిం మైనారిటీ లబ్ధిదారులు ఉన్నారు. సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజుగారు ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ గురించి అడిగారు. అర్హులైన పేద విద్యారులకు వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలకుగాను ట్రెనింగ్ సెంటర్లు ఉన్నాయి. అందుకోసం రూ.12కోట్లు మంజూరు కాగా, రూ.4.21కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఎక్స్‌పెండిచర్‌కు 5శాతం అధికంగా పెట్టడం జరిగింది.

ముస్లిం రిజర్వేషన్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 4 శాతం ఉంది. దీనిపై సుప్రీంకోర్టులో ఇంకా నిర్ణయం రావలసి ఉన్నది, it is sub judice in the Court. కర్నాటకలో 4 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు, తమిళనాడులో 3.5శాతం ఇస్తున్నారు, కేరళలో మాత్రం అనూహ్యంగా12 శాతం ముస్లిం మైనారిటీకి రిజర్వేషన్‌ను కల్పించడం జరుగుతున్నది.

శ్రీ సి. రామచంద్రయ్య : మంత్రిగారు చెప్పిన వాటికి నేను తప్పుపట్టడం లేదు. కానీ, ఇండివిడ్యువల్ మ్యారేజెస్‌కు ఎలిజిబిలిటీ ఎందుకు ఇవ్వరు అని మంత్రిగారిని నేను అడుగుతున్నాను. ప్రత్యేకంగా ఒక తేదీకోసం ఎక్కువమంది వస్తారని కాదు కానీ, ప్రభుత్వం noble intention తో వారికి ఆర్థికసహాయం చేయాలనే ఉద్దేశ్యంతో చేశారు. ముస్లిం వివాహాలన్నీ కూడా రిజిస్ట్రర్డ్ అయి ఉంటాయి. అందులో ఎటువంటి సందేహం లేదు. With authority I can say, every marriage of a Muslim will be registered. అటువంటప్పుడు అందులో పొరపాట్లు ఏమీ జరగవు. వారు ఉపయోగించుకునే వస్తువులు ఇచ్చేదానికంటే డబ్బులు ఇస్తే బాగుంటుంది. దురదృష్టవశాత్తు ప్రభుత్వంలో delivery system పకడ్బందీగా లేదు. క్యాష్ ఇస్తే వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుంది. అంతేకాకుండా మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే – సచార్ కమిటీ నివేదికను అన్ని రాష్ట్రాలకు పంపించారు. దానిపైన రాష్ట్రప్రభుత్వం దృష్టిపెట్టి సచార్ కమిటీ రికమండేషన్లను అధ్యయనం చేసి వాటిని అమలుపరచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (స్థానికసంస్థలు, నెల్లూరు): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లు ముస్లింబాలికలకు ఇదొక మంచి పథకం. నా సలహా ఏమిటంటే సామూహిక వివాహాల సందర్భంలో వాళ్లకు ఏవైతే బెనిఫిట్స్ ఇస్తున్నారో ఆ వస్తువులన్నీ నాణ్యమైనవిగా లేకపోవడం, లేదా వాళ్లకు ప్రయారిటీగా ఉపయోగపడే వస్తువులు కాకపోవడం జరుగుతున్నది. కాబట్టి, లబ్ధిదారులకు ప్రభుత్వమే వస్తువులు ఇచ్చేబదులు వాళ్ల అకౌంట్‌లోకి ప్రభుత్వం ఇచ్చే రుసుము వెడితే తప్పకుండా వాళ్లకు మంచి జరుగుతుందని నేను తమద్వారా మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః అధ్యక్షా, నిన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు భారతప్రభుత్వం ఇస్తున్న సహాయం ఎంత అని అడిగితే, ఎస్సీ, ఎస్టీలకు వస్తుంది బిసి, మైనారిటీలకు లేదని అన్నారు. అధ్యక్షా, తమరు ఒకసారి రికార్డు వెరిఫై చేయండి. సభను misrepresent చేసినదానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. భారత ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం ఎంత శాతం సహాయం అందచేస్తున్నదో తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: It is a serious matter. You come in writing. I will take-up the matter and initiate appropriate proceedings.

SRI B. CHANGAL RAYUDU: Everything is recorded.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి ః దరఖాస్తు చేసిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం నుండి సహాయం అందిందా లేదా? దరఖాస్తు చేసుకోవడానికి ఏమైనా క్యాటగిరీలు, అర్హతలు ఉన్నాయా, లేదా అనేదానిపై స్పష్టత ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, పేదరికం చాలా చెడ్డది. గల్ఫ్ దేశాలనుండి వచ్చిన ధనవంతులైన ముస్లింలు, పేదవారైన మైనర్ ముస్లిం బాలికలను వివాహం చేసుకుని తీసుకువెళ్లడం వంటివి ఎయిర్‌పోర్టులలో, రైల్వేస్టేషన్లలో చూస్తున్నాము. అటువంటి సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? వారిపై కఠిన చర్యలు తీసుకున్నారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వయసురీత్యా తాతా, మనవరాలు వలే ఉండే ఈ పెళ్లిళ్ల ద్వారా ముస్లిం బాలికలు తీవ్రంగా నష్టపోతున్నారు. బాలనాగమ్మకథలో మాయలఫకీరు బాలనాగమ్మను తీసుకువెళ్లినట్లుగా, ఇక్కడ గల్ఫ్ దేశాలనుండి వచ్చిన ధనవంతులు డబ్బు ఆశజూపి, మైనర్ ముస్లిం ఆడపిల్లలను తీసుకుపోతున్నారు. కాకపోతే, అది కథ, ఇది వాస్తవం.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇండివిడ్యువల్‌గా సొమ్ము ఇవ్వవచ్చు కదా అని చాలామంచి ప్రశ్న వేశారు. కానీ, నాకు ఒక విషయం అర్థం కాలేదు. గత ప్రభుత్వం ఉన్నప్పుడే అంటే 24.4.2012నాడే మాస్ మ్యారేజెస్ కండక్ట్ చేయాలని మార్గదర్శకాలను జారీ చేసింది. మెటీరియల్ మాత్రమే ఇవ్వాలి, సొమ్ము ఇవ్వకూడదు అని నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ, ఇప్పుడు మా దృష్టికి తీసుకువచ్చారు కాబట్టి, ఆ అమౌంట్‌ను పెంచే విషయం మరియు ఇండివిడ్యువల్‌గా ఇచ్చే విషయంపై కమిటీకి రిఫర్ చేసి, ఆ కమిటీ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం మార్పుచేసే అవకాశం ఉంటే పరిశీలిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ.10.40

అదే విధంగా, అందరికీ ఇస్తారా అని సభ్యులు శ్రీ సతీష్ కుమార్ రెడ్డి గారు అడిగారు. అందరికీ ఇవ్వకుండా కొన్ని షరతులను విధించడం జరిగింది. దరఖాస్తు చేసేవారు తెల్ల రేషన్ కార్డును కలిగి ఉండాలి, దారిద్ర్య రేఖకు దిగువున ఉండి ఆదాయ ధృవపత్రాన్ని మరియు నివాస ధృవపత్రాన్ని సమర్పించాలి. ఈ మూడు ధృవపత్రాలను జతపరచి దరఖాస్తు చేసిన వారందరికీ దాదాపు ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరిగింది.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల గురించి సభ్యులు శ్రీ చెంగల్ రాయుడు గారు అడిగారు. నాకు తెలిసినంతవరకూ కేంద్రప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగానే ఉంది. రాష్ట్రప్రభుత్వం 91,480 మందికి ఇస్తే, కేంద్రప్రభుత్వం 3,34,499 మందికి స్కాలర్‌షిప్పులను ఇవ్వడం జరిగింది. కాబట్టి దాదాపు ఎవరైతే అర్హతలు కలిగిఉండి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేస్తారో వారందరికీ కేంద్రప్రభుత్వం ద్వారా నూటికి నూరుశాతం స్కాలర్‌షిప్పులు వస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం నుంచి saturation point వరకూ ఇవ్వడం జరుగుతుంది కానీ ఫీజు రీఇంబర్స్‌మెంటు కోసం నిధులను జారీచేయడం కొంచెం ఆలస్యమవుతోంది.

సభ్యురాలు శ్రీమతి శమంతకమణిగారు అడిగినట్లు, ముస్లిం, మైనారిటీ పేద బాలికలకు అన్యాయం జరగకుండా రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

MR. CHAIRMAN: All the remaining questions i.e. Q.Nos. 7281 (26), 7450 (27), 7448 (29) and 7321 (30) are postponed at the request of the Hon'ble Members.

The Budget for 2014-15 will be presented in the House by Sri P. Narayana, Minister for Municipal Administration & Urban Development and we will meet again at 11-00 a.m.

Now, the House is adjourned for 15 minutes Tea Break.

(Then, the House adjourned for Tea Break at 10.42 am)

* * *

**(AFTER BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11.01 A.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

---

## 2014-15 వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

MR. CHAIRMAN: Dr. P. Narayana, Minister for Municipal Administration and Urban Development will present the Annual Financial Statement (Budget) for 2014-2015.

(ఈ సందర్భంలో ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడి తరఫున మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు, డా.పి.నారాయణ, 54 పేజీల బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని సభలో చదివారు.)

(పేజీ నెం.18, పేరా నెం.45 వద్ద, సభ్యులు శ్రీ మహమ్మద్ జానీ "మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ పూర్, పూర్" అని అన్నారు.)

MR. CHAIRMAN: Tomorrow no sitting. Now, the House is adjourned to meet again on Friday at 10.00 a.m.

(Then the House adjourned at 12.38 p.m. to meet again on Friday, the 22nd August, 2014 at 10.00 a.m.)

* * *